




# కరపత్రం


SINCE 2014

సోమవారం జూలై 07 2025 | సంపుటి :0 | సంచిక :262 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం: భట్టి విక్రమార్క

ఖమ్మం:
పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమవుతుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో సొంత నియోజకవర్గం మధిరలో పర్యటించిన ఆయన.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదల బాధలను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో తొలి ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. రాష్ట్రంలో 1.20కోట్ల కుటుంబాలు ఉంటే.. 93లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. రూ.8వేల కోట్లతో నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు.భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పేదల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని భట్టి విక్రమార్క విమర్శించారు. రైతుభరోసా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.17,500 కోట్లు చెల్లించిదని చెప్పారు. రూ.లక్ష కోట్లతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం మధిర పట్టణ ప్రగతిలో మరో కీలక మైలు రాయిగా నిలిచే రూ.6.45 కోట్లతో చేపట్టిన మధిరలోని అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.



## అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటు: ఉత్తమ్

హైదరాబాద్:
మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. "కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా?అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

## చరిత్ర సృష్టించిన టీమిండియా..! ఇంగ్లాండ్‌పై రెండో టెస్టులో అపూర్వ విజయం




2 లో

## తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

### - ఉన్నత విద్యామండలి ప్రకటన




హైదరాబాద్:
తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వీటిలో కన్వీనర్ కోటా (70శాతం) కింద 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తూ ప్రత్యేక జాబితాను విడుదల చేసింది.మరోవైపు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. అడ్మిషన్ల కోసం 95,654మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని.. 76,494మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన ఓ ప్రకటనలో తెలిపారు

## ప్రాణం తీసుకున్న బీటెక్ విద్యార్థిని.. కారణం ఆమె స్నేహితులే!



హైదరాబాద్:
చదువు విజ్ఞానాన్ని ఇస్తుంది. చదువు ఎలా బతకాలో నేర్పిస్తుంది. చక్కటి చదువు మంచి నడవడికను నేర్పిస్తుంది. కానీ ఆ యువతి విషయంలో చదివే మరణ శాసనం రాసింది. అవును స్నేహితుల వేధింపులే ఆమెకు శాపంగా మారాయి.

2లో..

## ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం

### - హరీశ్‌రావు హెచ్చరిక



2 లో

హైదరాబాద్:
కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు."మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదు?. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుంది. ఎస్సారెస్పీ కింద పంటలు వేయాలా.. వద్దా? అని రైతులు ఆలోచిస్తున్నారు.

## సీఎం రేవంత్‌కు భాజపా లేఖ..

### – మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



హైదరాబాద్:
తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. మోదీ సర్కార్ ఫెయిల్యూర్స్ సంగతేంటని ప్రశ్నించారు. "11ఏళ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా దేశ ప్రజలను అడుగడుగునా వంచించింది. గత 3 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాని విస్మరించి ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు.

2లో..

## కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలి: కేటీఆర్



హైదరాబాద్:
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ మాత్రమే కాదు.. ఎరువులకు కూడా కరవొచ్చిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామన్నా.. కనీసం ఎరువు బస్తా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 266 రూపాయలు ఉండాల్సిన యూరియా బస్తా ధర.. ఇప్పుడు రూ.325కి చేరిందని, ఇందుకు కారణం ఏమిటని నిలదీశారు. కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.


## పాశమైలారం ఘటన.. 42కి చేరిన మృతులు



పాశమైలారం:
సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య 42కి చేరింది. ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం జితేందర్‌తో పాటు మరో వ్యక్తి మృతి చెందారు. ఈ ప్రమాదంలో గల్లంతైన తొమ్మిది మందిలో ఒకరి శరీర భాగాలు లభ్యమయ్యాయి. ఇంకా 8 మంది కార్మికుల ఆచూకీ తెలియాల్సి ఉంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవనం శిథిలాల తొలగింపు జరుగుతోంది. ఇక్కడ ఏడో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.


## రోజుకు 10 గంటలు పనిచేయొచ్చు!

- కానీ వారానికి 48 పని గంటలు మించొద్దు
- సులభతర వాణిజ్య విధానానికి సర్కారు నిర్ణయం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్:
సులభతర వాణిజ్య విధానం కోసం వాణి జ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళల్లో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై వాణిజ్య సంస్థల్లో (దుకాణాలు మినహా) పనిచేసే ఒక ఉద్యోగి రోజుకు పది గంటల వరకు విధులు నిర్వర్తించే అవకాశం కల్పించింది.అయితే వారంలో 48 గంటలకు మించి పనిచేయకూడదనే నిబంధన విధించింది. రోజుకు 10 గంటల పనికి అవకాశం ఇచ్చినా, ఆరుగంటల తర్వాత అరగంట పాటు విశ్రాంతి ఇవ్వాలి.

మిగతాది 2లో




## గిగ్ వర్కర్స్ కోసం త్వరలో కొత్త చట్టం తీసుకొస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి


ఆదివారం ( జులై 6 ) గోదావరిఖనిలో మంత్రి వివేక్ వెంకటస్వామికి సన్మానం చేశారు కార్మిక సంఘాల నాయకులు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి.

# చాపరాలపల్లి లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**కరపత్రం ప్రతినిధి చాపరాలపల్లి జూలై 06**
మండల పరిధిలోని చాపరాలపల్లి గ్రామ పంచాయతీలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీనీ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ దేపంగి రమణయ్య మాట్లాడుతూ ములకలపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలను అన్ని గ్రామాలలో నిర్మించి జూలై 7వ తారీఖున ఘనంగా మన జాతి జెండాను ఎగర వేయాలని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమానికి తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు రాయల శ్రీహరి, పులపాకుల గంగాధర్ పాల్గొనడం జరిగింది.గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కాకటి భాస్కర్, అధికార ప్రతినిధి సిద్దెల సీతారాములు, ఉపాధ్యక్షులు గద్దల శ్రీను,ప్రధాన కార్యదర్శి బొల్లెపోగు నరసింహారావు,సహాయ కార్యదర్శి సిద్దిల కృష్ణయ్య,ప్రచార కార్యదర్శి సిద్దిల వీరయ్య, యువసేన సిద్ధిల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు బొల్లెపోగు లక్ష్మణ రావు,సిద్దిల రమేష్, కాకాటి బాబురావు,పోతురాజు, నాగరాజు,గౌరవ అధ్యక్షులు మిరియాల నాగరాజు,కాకాటి కృష్ణ,సిద్దిల రాంబాబు లను గ్రామ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు.

# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న బత్తుల అంజి




**కరపత్రం ప్రతినిధి జూలై 06**
మండల కేంద్రంలో రాయల్ ఫంక్షన్ హాల్లో భగత్ సింగ్ నగర్ గ్రామానికి చెందిన రాయపూడి కరుణాకర్ కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు,మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి. ఈ కార్యక్రమంలో జీవన్ జ్యోతి స్కూల్ ఫాస్టర్ జయంత్, మండల కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి,గుంట్రు కృష్ణ, పాలకుర్తి దివాకర్,సురేష్, ఎర్రపోతుల బాబు పాల్గొని చిన్నారి ఆశీర్వదించారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఉద్యోగ అవకాశాలు..

**కరపత్రం ప్రతినిధి హత్నూర జూలై 06**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల హత్నూర సంగారెడ్డి డిస్టిక్ ఒకేషనల్ కోర్సు కంప్యూటర్ గ్రాఫ్ అండ్ ఎకనామిక్స్ (సీ జి ఏ), కంప్యూటర్ సైన్స్ (సీ ఎస్), ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఈ సిటీ ) కోర్సులను బోధించుటకు అధ్యాపకుల నియామకం కోసం ఈనెల 8వ తేదీన హైదరాబాద్ లోని సరూర్నగర్ ఎదురుగా ఉన్న (మెట్రో పిల్లర్ నెంబర్ ఏ 1565) వద్ద సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నందు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు, అర్హులైన అభ్యర్థులు బీటెక్ ల లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్, మెకానికల్,ఆటో మొబైల్, సివిల్ కంప్యూటర్ సైన్స్ లో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని ఆయన తెలిపారు, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో 8వ తేదీన హాజరు కావాలని తెలిపారు, ఉద్యోగంలో సెలక్షన్ అయిన అభ్యర్థులకు గరిష్ట జీతం నెలకు 48 వేల వరకు పొందవచ్చు అని తెలిపారు,

# బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బండి రమేష్

**కరపత్రం ప్రతినిధి కూకట్పలి జూలై 06**



దేశ ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు కొనియాడదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగజీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధు గౌడ్, యుగేందర్ ,ప్రసన్న కుమార్, రామ్మోహన్ రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం

మొదటి పేజీ తరువాయి
మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు పోలేదు? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదు?

**కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం**
కన్నెపల్లి, కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలసి ఉద్యమిస్తాం. శ్రీశైలానికి వరద వచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. వెంటనే ఆన్ చేస్తారో.. లేదో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సాగు, తాగునీటి ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలి. కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం. అన్ని జిల్లాల రైతులతో వెళ్లి కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తాం. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలి.కేసీఆర్ ఆదేశాలతోనే ప్రెస్‌మీట్ పెట్టాం. ఆయనే నాయకత్వం వహిస్తానని చెప్పారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులుతాం. వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతాం. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కేసీఆర్ చెప్పారు." అని హరీశ్‌రావు తెలిపారు.

# ప్రాణం తీసుకున్న బీటెక్ విద్యార్థిని.. కారణం ఆమె స్నేహితులే!

మొదటి పేజీ తరువాయి
బాగా చదవడం లేదంటూ చేసిన ఏగతాళి మాటలు ఆమెను తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లింది. తోటి స్నేహితురాలని చూడకుండా మాటలతో వేధించారు. ప్రాణం తీశారు.పైన ఫొటోలో కనిపిస్తున్న ఆ యువతి పేరు నిత్య. ఉండేది జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్‌లో. తన తోటి స్నేహితులు తనని ఎగతాళి చేశారని ఆత్మహత్య చేసుకుంది.. నిత్య హైదరాబాద్‌లోని ఓ ఉమెన్స్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న నిత్యాను తోటి స్నేహితురాళ్లే సూటిపోటి మాటలతో వేధించారు. స్నేహితుల ఎగతాళితో మనస్థాపం చెందిన నిత్య హైదరాబాద్ నుంచి తన స్వగ్రామమైన జాబితాపూర్‌కు వచ్చింది.ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అప్రమత్తమైన స్థానికులు జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. చదువుల కోసం హైదరాబాద్‌కు పంపిస్తే స్నేహితులే వేధించి చంపేశారంటూ నిత్య కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎవరో ఏదో అన్నారని క్షణికావేశంలో పెద్ద నిర్ణయం తీసుకున్న నిత్య తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిచ్చింది.

# సీఎం రేవంత్‌కు భాజపా లేఖ..

మొదటి పేజీ తరువాయి
వాగ్దానాలతో ఊదరగొట్టడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమీ లేదు. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ.. ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామాయణమంత.. వింటే భారతమంత. అలాంటి మీరు మా ముఖ్యమంత్రికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది.గురువింద గింజ సామెతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోంది. తెలంగాణకు 11 ఏళ్లలో ఏం చేశారు? తెలంగాణకు కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వనప్పుడు మీరు కానీ, ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది భాజపా ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఏం చేశారు? కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 10లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని పదేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఏమైంది? పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతలకి జాతీయ హెూదా ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తోంది మీరు కాదా? పోలవరం ముంపుతో సంబంధం లేని 5 పంచాయతీలను ఏపీలో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కాదా?" అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# గిగ్ వర్కర్స్ కోసం త్వరలో కొత్త చట్టం తీసుకొస్తాం: మంత్రి వివేక్ వెంకటస్వామి

మొదటి పేజీ తరువాయి
రాహుల్ గాంధీ ఆలోచన అనుగుణంగా కార్మికుల సంక్షేమం కోసం పని చేస్తానని అన్నారు. గిగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని.. త్వరలో కొత్త చట్టం తీసుకువస్తామని అన్నారు వివేక్ వెంకటస్వామి. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పేదల సొంతింటి కల నెరవేరే విధంగా కృషి చేస్తానని అన్నారు మంత్రి వివేక్. కార్మికుల సమస్యలు పరిష్కారించేందుకు తమ ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని.. సింగరేణి ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. అక్రమ ఇసుక దందాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు మంత్రి వివేక్. ఇసుక దందాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని.. ఇసుక ద్వారా సుమారు రూ. 3 వేల కోట్ల పన్ను రావాల్సి ఉండగా కేవలం రూ. 600 కోట్ల రూపాయలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రానికి రావలసిన ఆదాయం ఎటు పోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని తెప్పించి ప్రజలకు మేలు జరిగేలా చూస్తానని అన్నారు మంత్రి వివేక్.
సింగరేణి సంస్థను కాపాడడంతో పాటు పెన్షన్ ఇప్పించిన ఘనత కాకా వెంకటస్వామిదని అన్నారు. కాకా నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం,పేద ప్రజల కోసం ఆలోచించేవారని అన్నారు మంత్రి వివేక్. జైపూర్ పవర్ ప్లాంట్ తీసుకవచ్చారని.. గడ్డం కుటుంబం ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని అన్నారు. కాకా కుటుంబంపై ఇంతటి ప్రేమను చూపిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. కాకా బాటలోనే ఎంపీ వంశీ కార్మికుల సమస్యలపై పార్లమెంట్ లో గళం విప్పటం జరిగిందని అన్నారు. కిరణ్ కుమార్ సీఎంగా ఉన్నపుడు తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా వదులుకున్నానని అన్నారు మంత్రి వివేక్. విశాఖ చారిటబుల్ ట్రస్ట్, వెంకటస్వామి ఫాండేషన్ ద్వారా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్నామని.. ఎంపీగా ఉన్న సమయంలో రామగుండం ఎరువుల కర్మాగారం తిరిగి ఓపెన్ చేయడంతో పాటు రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

# రోజుకు 10 గంటలు పనిచేయొచ్చు!

మొదటి పేజీ తరువాయి
ఓవర్ టైమ్ పనిచేసే ఉద్యోగి ప్రత్యేక సందర్భాల్లో ఆరుగంటలకు మించి పనిచేయొద్దు. ఈ లెక్కన ప్రత్యేక సందర్భాల్లో ఒకరోజుకు గరిష్టంగా 12 గంటలు దాటి పనిచేసే అవకాశం లేదు.వారంలో 48 గంటల కంటే అధిక గంటలు పనిచేసినప్పుడు.. అందుకు తగిన అదనపు భత్యం చెల్లిస్తూనే.. ఒక త్రైమాసికంలో 144 పనిగంటలు దాటకూడదు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అతిక్రమిస్తే సదరు వాణిజ్య సంస్థకు ప్రభుత్వం నుంచి అందుతున్న మినహాయింపులు, రాయితీలను ఎలాంటి నోటీసు లేకుండానే రద్దు చేస్తుంది. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు.

# వీకెండ్‌లో ఫన్ కోసం వెళితే లైఫ్ రిస్క్ - వికారాబాద్ జిల్లాలో ప్రాణాలు తీసే రిసార్ట్!



వికారాబాద్ మండలం.. సర్పన్ పల్లి ఇరిగేషన్ ప్రాజెక్ట్. కానీ.. అక్కడ సాగునీటి పనుల కంటే.. ఎక్స్ట్రాలే ఎక్కువగా జరుగుతుంటాయి. రిసార్ట్‌ల పేరుతో అమ్యూజ్‌మెంట్ దందాకు పాల్పడుతూ పర్యాటకుల నుంచి పైసావసూల్‌కు పాల్పడుతున్నారు.అక్కడో ప్రైవేట్ రిసార్ట్.. పేరు 'ది వైల్డర్నెస్ క్యాంప్ సైట్'.. ముచ్చటైన కుటీరాల్లాంటి నిర్మాణాలు, ఏకాంతాలతో అలరించే గుడారాలు.. ఆహ్లాదకరమైన వాతావరణం రారమ్మని పిలుస్తుంటుంది. ఔటింగ్‌కు వచ్చినాళ్ల కోసం బోటింగ్ ఫెసిలిటీ కూడా ఉంది.సరదాగా గడుపుదామని వచ్చిన ఓ బీహార్ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది ఈ అందమైన రిసార్ట్. బోటింగ్ చేద్దామని ప్రాజెక్టులోకి వెళ్లి రేటా కుమారి, పూనమ్ సింగ్ అనే ఇద్దరు మహిళలు ప్రాణాలే పోగొట్టుకున్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటనతో ఆ రిసార్ట్ అసలు రూపాన్ని బైటపెట్టింది. టూరిజం, ఇరిగేషన్ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఐదేళ్ల నుంచి అక్రమంగా బోటింగ్ నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇక్కడ ఏదైనా జరగరానిది జరిగితే కనీస వైద్య సదుపాయాలు కూడా లేవు.ఉన్నతాధికారులకు పెద్దమొత్తంలో లంచాలిచ్చి ఇరిగేషన్ శాఖను మేనేజ్ చేసి ఇక్కడ రిసార్ట్ నడుపుతూ.. కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరిగే అక్రమ బోటింగ్‌పై మీడియాలో వరుస కథనాలు వచ్చినా.. ఇరిగేషన్ అధికారుల్లో చలనం లేదు. తూతూ మంత్రంగా సోదాలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. కొన్ని రోజుల పాటు బోటింగ్ ఫెసిలిటీని నిలిపివేసినా.. మళ్లీ యధావిధిగా కొనసాగిస్తున్నారు. అసలే వర్షాకాలం.. ఆపై ఈదురుగాలులు.. కాలం చెల్లిన ఎలక్ట్రిక్ బోట్లలో లాహిరి లాహిరి.. ఇంకేముంది? మునిగిపోవుడే. ప్రాణాంతకంగా మారుతున్న ఈ పడవ ప్రయాణంపై ఓ నజర్ వేసేదెవరు? అనుమతుల్లేకుండా నడుస్తున్న అక్రమ రిసార్ట్ అంతు చూసేదెవరు? అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు.

# చరిత్ర సృష్టించిన టీమిండియా..! ఇంగ్లాండ్‌పై రెండో టెస్టులో అపూర్వ విజయం

మొదటి పేజీ తరువాయి
బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఈ మ్యాచ్ గెలిచింది గిల్ సేన. లీడ్స్ లో జరిగిన తొలి టెస్టులో ఓటమికి ఈ విజయంతో బదులుతీర్చుకుంది. మొత్తం ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అలాగే టీమిండియా బౌలర్లలో తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6, రెండో ఇన్నింగ్స్‌లో ఆకాశ్ దీప్ 6 వికెట్లతో సత్తా చాటారు. 600లకు పైగా పరుగుల భారీ టార్గెట్‌తో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను భారత బౌలర్లు కేవలం 271 పరుగులకే ఆలౌట్ చేశారు.
జూలై 2న ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ తీసుకున్నాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌కు దిగిన భారత్ ఏకంగా 587 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ గిల్ 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సులతో 269 పరుగులు సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ఓపెనర్ యశస్వి జైస్వాల్ 87, రవీంద్ర జడేజా 89, వాషింగ్టన్ సుందర్ 42 పరుగులతో టీమిండియాకు పెద్ద స్కోర్ అందించడంతో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత టీమిండియా ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో గట్టి జవాబే ఇచ్చింది. కేవలం 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా హ్యారీ బ్రూక్(158), జేమీ స్మిత్ (184) పోరాటంతో 407 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లలో సిరాజ్ బుమ్రా లేని లేటు పూడుస్తూ 6 వికెట్లతో చెలరేగిపోయాడు. అలాగే ఆకాశ్ దీప్ సైతం 4 వికెట్లు పడగొట్టాడు.
ఇక మంచి లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా ఈసారి కూడా భారీ స్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో కదం తొక్కిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడాడు. 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్సులతో 161 పరుగులు చేసి మళ్లీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కేఎల్ రాహుల్ 55, రిషభ్ పంత్ 65, జడేజా 69 పరుగులతో రాణించారు. మొత్తంగా ఇంగ్లాండ్‌కు టీమిండియా 600 ప్లస్ టార్గెట్ ఇచ్చింది. ఇక భారీ టార్గెట్‌తో మరిలోకి దిగిన ఇంగ్లాండ్‌కు ఆకాశ్ దీప్ చుక్కలు చూపించాడు. ఏ దశలోనూ ఇంగ్లాండ్ లక్ష్యం దిశగా సాగలేదు. ఈ సారి కూడా జేమీ స్మిత్ 88 పరుగులతో పోరాటం చేసినా.. టీమిండియా బౌలర్ల ముందు నిలబడలేకపోయాడు. ఇంగ్లాండ్‌కు ఓటమిని తప్పించలేకపోయాడు. స్మిత్ తప్ప మిగతా బ్యాటర్లు ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు.
ఆకాశ్ దీప్ అద్భుతమైన బౌలింగ్ ముందు వాళ్లు తలొంచారు. మొత్తంగా 68.1 ఓవర్లలో ఇంగ్లాండ్ 271 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఈ విజయం సాధించింది. టీమిండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ 6 వికెట్లు, సిరాజ్, ప్రసిద్ కృష్ణ, జడేజా, సుందర్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ విజయంతో కొత్త కెప్టెన్‌కు తొలి విజయం దక్కింది.

# మేడ్చల్ లో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ కు నివాళులు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ భవనం వద్ద మాజీ వార్డు సభ్యులు పానుగంటి రవిందర్ అధ్యర్యంలో స్వతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లును అడ్డుకుంటాం ముదిరాజ్ సంఘాలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



ఏపీ డిప్యూటీ సీఎం,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా మరో వివాదంలో చిక్కుకుంది.తెలంగాణ పోరాట యోధుడు పండుగ సాయన్న జీవిత చరిత్రను దర్శకుడు వక్రీకరించారని ఆరోపిస్తూ ముదిరాజ్ సామాజిక వర్గం తీవ్ర ఆరోపణలు చేసింది.ఈ సినిమా విడుదలను అడ్డుకుంటామని పేర్కొంటున్నారు.సాయన్న 19వ శతాబ్దంలో దొరలు, దేశ్‌ముఖ్‌ల సంపదను కొల్లగొట్టి పేదలకు పంచిన 'తెలంగాణ రాబిన్‌హుడ్'గా ఆయన పేరు తెచ్చుకున్నారు.కాగా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా %ఎంఎవీ% విడుదలకు సిద్ధమవుతోంది.

# ఘట్కేసర్ మున్సిపాలిటీలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయన విగ్రహనికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీమన్నారు.

# వేంపేట్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి





ఈరోజు వేంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ గా పిలవబడుతున్న అప్పటి జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ.స్వర్గీయ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మెట్ పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు నలిమెల నర్సింహరెడ్డి మాట్లాడుతూ 1951 లో ఏర్పడిన పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లతో మొదలై అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం మోడీ గారి సారథ్యంలో కేంద్రంలో వరుసగా మూడుసార్లు విజయం సాధించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు గాజంగి రామస్వామి, మండల కార్యవర్గ సభ్యులు బింగి నటరాజ్, బూత్ కమిటీల అధ్యక్షులు గడ్డం సాయి రెడ్డి, పల్లికొండ గంగ నర్సయ్య, కార్యకర్తలు జోగ హరీష్, పెద్ది శ్రీనివాస్, గాండ్ల నర్సారెడ్డి, పెంటపర్తి శంకర్, కమటాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో చెట్లు నాటారు.

# ఉపాధ్యాయులు సమాజంలో ఆదర్శప్రాయమైనది

- ఇటీవల నియామకమైన క్షత్రియ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం..
- సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో..

**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జులై (06)**

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శవంతమైనదని మిత్రమండలి సభ్యులు ఖాందేష్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, ప్రవీణ్ పవార్, డీజే దయానంద్ అన్నారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని ఖాందేశ్ కాంప్లెక్స్ లో ఆదివారం ఇటీవల నియామకమైన క్షత్రియ సమాజ్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ క్షత్రియ కులస్తులైన యువతీ యువకులు కష్టపడి చదివి ప్రభుత్వ 09 ఉపాధ్యాయులుగా నియమింపబడడం అభినందనీయమన్నారు. క్షత్రియ విద్యార్థులు, యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ర్యాంకులు సాధించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. వీరు ప్రభుత్వ 09 ఉపాధ్యాయులుగా నియమించబడడం క్షత్రియ సమాజంలోని వారందరికీ గర్వకారణం అన్నారు. అనంతరం నీట్ లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన పవార్ కృపా నక్షత్రతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన విశ్వనాథ్ రాజరాజేశ్వరి, కర్తన్ అఖిల, బోబిడే నాగశ్రీ, ఘటడి గీత, చౌల్ శ్రీనివాస్ (చంటి), వాగ్లే దినేష్, ఖోడె



శ్రీనివాస్, గటడి రామకృష్ణ, హజారి జగన్నాథ్ లను పూలమాలలు, శాలువా, మెమొంటో లతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, లోటస్ పాఠశాల కరస్పాండెంట్ పవార్ అంబిక, మిత్రమండలి సభ్యులు జెస్సు ఆనంద్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, షికారి రాజు, బొచ్కర్ వేణు, బారడ్ ప్రవీణ్, సంతని విజయ్, గట్టడి రాజేష్, అల్జాపూర్ రాజేష్, హజారి ఆనంద్, పాల్గొన్నారు.

# మానవాళికి నష్టం కల్గిస్తున్న మితవాద రాజకీయాలు...

- నున్నా నాగేశ్వరావు..
- మార్క్సిస్ట్ పని విధానంతోనే పీడిత,తాడిత ప్రజలకు విముక్తి..
- బండి రమేష్..

**కూసుమంచి,కరపత్రం ప్రతినిధి జులై 06...**

ప్రపంచ వ్యాప్తంగా మితవాద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఇవి మానవాళికి నష్టం జరిగే విధంగా ఉన్నాయని ప్రస్తుత మానవాళికి ప్రస్తుతం మానవాళికి ఏది అవసరము అది కాకుండా గత చరిత్ర ఆధారంగా అధికారాలు నిర్వహించాలని చూస్తున్నాయని దానికి ఉదాహరణగా బిజెపి భారతదేశంలో పాత పద్ధతులు పాత సాంప్రదాయాన్ని ముందుకు తీసుకురాటానికి ప్రయత్నం చేస్తున్న వేళలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వాన్ని సోషలిజం పదాన్ని తొలగించాలని పట్టు పట్టడం అందుకు ఉదాహరణని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పేర్కొన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులలో మొదటి రోజు నున్నా మాట్లాడుతూ....ఇటువంటి ఉదారవాద రాజకీయ పార్టీలకు ఆలోచనలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలుగా, మార్క్సిస్ట్ అభిమానులుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా లాంటి దేశాలు ఈ సాంప్రదాయ ప్రభుత్వాలు కావాలని కోరుకుంటున్నయని తెలిపారు.ఇజ్రాయిల్ , భారత, ఉక్రెయిన్, సపోర్ట్ చేయడం వెనక తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆ దేశాలలో సాంప్రదాయం పేరుతో





మతాన్ని రెచ్చగొట్టే విధంగా యుద్ధానికి సహకరిస్తుందని ఆయుధాలను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటూ తన దేశంలో ఆర్థికంగా నష్టం జరుగుతున్నప్పుడు తన దేశంలో కూడా అమెరికా తర్వాతనే వేరే దేశం అని చెప్పే అమెరికా వివిధ దేశాలలో తన వ్యాపారం కొనసాగించడం కోసం తన దేశం ఎగుమతి చేస్తున్న వస్తువులపై తక్కువ పన్నులు చెల్లించే వరకు ఒత్తిడి చేస్తుందని అమెరికా దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై తక్కువ పనులు విధిస్తుందని దేశాల దీనికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని దీనిని వ్యతిరేకించాలని కోరారు.

- మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి...
- పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,..

ఈ దేశంలో మార్క్సిస్ట్ పార్టీ పని విధానం అమలు మూలంగానే ఈ దేశాలు పీడిత తాడిత ప్రజలకు విముక్తి చెందుతారని మార్క్సిస్టు వెలుగులోనే ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులు మతోన్మాదులు ఎదుర్కోవటానికి సాధ్యమవుతుందని, కార్యకర్తలు అందరూ మార్చిస పార్టీ ఆలోచన విధానాన్ని పని విధానాన్ని అత్యంత ఉక్కు క్రమశిక్షణతో అమలు చేయాలని, దాన్ని గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టాలని అలా గ్రామస్థాయి నుంచి వచ్చింది బలమైనటువంటి రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అలా కార్యకర్తలందరూ గట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకియ శిక్షణ తరగతులను పార్టీ సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మూడు గన్యా నాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కర్ణ బాబు,బిక్కసాని గంగాధర్,చీర్ల రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్,హాళవత్ నరసింహ,ఎస్ కే బాబు, పడిశాల.శేషయ్య , గోపి వెంకన్న, జవ్వాజి శ్రీను, గ్రామ కమిటీ కార్యదర్శులు, ఐద్వా సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే జారె







- ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్న విధానాలపై ఆరా
- నిర్మాణంలో ఉన్న ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు.
- లైన్స్ క్లబ్ 40వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట , కరపత్రం ప్రతినిధి జూలై (06) :**

అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు నిర్వహించారు . ఈ సందర్భంగా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ప్రజలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు ప్రయాణంలో ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వారికి ఎలా అందుతున్నాయో ఏదైనా సమస్యలు ఎదురవుతున్నాయో అని ఆరా తీశారు. ప్రభుత్వం అందించే ఉచిత బస్సు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, విద్య ,ఆరోగ్య పథకాలు, వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన ఎకోపార్క్ నిర్మాణానికి మండల నాయకులతో కలసి స్థల పరిశీలన చేశారు .ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో చోటుచేసుకునే సీజనల్ వ్యాధులకు సంబంధించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు .అక్కడి వైద్యులచే అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు . తర్వాత కెమిలాయిడ్స్ గెస్ట్‌హౌస్ లో లయన్స్ క్లబ్ 40వ వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

# పేట లో పిచ్చికుక్కల వేట

- 12 మందిని తీవ్రంగా గాయపరిచిన పిచ్చికుక్కలు
- భయాందోళనలో నందమూరి నగర్ కాలనీ వాసులు





**అశ్వారావుపేట, కరపత్రం ప్రతినిధి జూలై (06) :**

అశ్వారావుపేట లోని నందమూరి కాలనీలో రాత్రి 1:30 గంటలకి పిచ్చికుక్క 12 మందిని తీవ్రంగా గాయపరిచింది. వివరాల్లోకి వెళ్ళగా మణి అనే మహిళ పడుకోని ఉన్న సమయంలో ఆమె మీద కుక్క దాడి చేసింది. ఆమె కర్రతో కొట్టగా వాళ్ళ ఇంట్లో ఉన్న కోళ్లను తీవ్రంగా చంపేసింది. పక్కన నివాసం ఉంటున్న దండా బత్తుల అర్జున్ (45) మరియు దండా బత్తుల నాగేంద్ర, చందా కృష్ణ అనే వ్యక్తుల కాళ్ళను తీవ్రంగా గాయపరిచింది. టి వెంకట లక్ష్మి నీ కూడా బాగా తీవ్రంగా గాయపరిచి వాళ్ళ ఇంట్లో ఉన్న మేకలను చంపేసింది. వెంకటలక్ష్మి నీ ఆసుపత్రికి తరలించారు. అలా ఈ పిచ్చి కుక్కను జనాలు తరమగా నందమూరి కాలనీ పక్కన ఉన్న తాటాకులు గూడెం లో 9 మందిని గాయపరిచి పరారైంది.అశ్వారావుపేట లో కుక్కల బెడద ఎక్కువైంది. ఆఖరికి మెయిన్ సెంటర్ అయిన బస్టాండ్ ఏరియా మెయిన్ రోడ్డు మీద కుక్కలు రాత్రివేళ చెక్కర్లు కొడుతున్నాయి. వాహనదారుల మీద ఎగబడుతున్నాయి . ఏ వీధి లో చూసిన కుక్కలే కనిపిస్తున్నాయి రాత్రిపూట బయటికి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. ఈ యొక్క సమస్య ఎప్పటినుండో ఉంది కానీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మానవత్వం చాటిన 21వ డివిజన్ కార్పొరేటర్ ఎండి పూరన్



**కరపత్రం ప్రతినిధి వరంగల్, జులై 6**
21 వ డివిజన్ లో యల్ బి నగర్ ప్రాంతం లొ మాటిటి రాజా లక్ష్మి అనే మహిళా మృతి చెందడం జరిగింది కుటుంబ సభ్యులు ఎవరు లేని పరిస్థితి ఉండడం తో వెంటనే స్థానిక 21 వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ పూర?న్ కి సమాచారం రావడం తో ఒక కుటుంబ సభ్యుని వలె.., బాధ్యతలు తీసుకొని హిందూ సంప్రదాయాలు ప్రకారం బీసీ హిందూ ముక్తి స్థాల్ లో అంతక్రియలు జరిపారు. ఇందులో మృతురాలి చుట్టాలు, స్థానిక ప్రజలు సహాయ, సహకారాలు ఇవ్వడం జరిగింది.

## కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ముహూర్తం ఖరారు





**కరపత్రం ప్రతినిధి మణికొండ/ జూలై6**
పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకారం, ఈనెల 14న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కొత్త కార్డులను లబ్ధిదారులకు అందించనున్నారు. ప్రారంభ కార్యక్రమంలో వెయ్యిమందికి కార్డులు అందించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేపట్టనున్నారు.ఈసారి ప్రభుత్వం మొత్తం 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. అందులో 2.4 లక్షలు కొత్త కార్డులకే, మిగతా 2.3 లక్షలు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పునకు సంబంధించినవి. దీని ద్వారా మొత్తం 11.30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.పదే పదే విజ్ఞప్తులు, విన్నపాల తర్వాత వచ్చిన ఈ నిర్ణయం పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. జూలై 14 నుంచి కొత్త కార్డుల పంపిణీ ప్రారంభంకాబోతుండటంతో తమ దరఖాస్తు ఏమైంది? కార్డు మంజూరైందా? అనే సందేహాలు కలుగుతున్నాయి. ఇందుకోసం ఆన్‌లైన్‌లో స్టేటస్ చెక్ చేసుకునే సౌలభ్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి వరంగల్ జూలై 6**
గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ 169వ భూత్ లో దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆహర్నిశలు కృషి చేసిన జాతీయవాది, జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, డివిజన్ అధ్యక్షురాలు



జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆదివారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే ఎన్నిక ఉండాలని ఆనాడే శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచన చేశారని, జనసంఘ్ స్థాపించి ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షులు & సీనియర్ నాయకులు సుంకరి రాజు వీరేశం, నరేందర్ పాల్గొన్నారు.

## దేశాయిపేట లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**కరపత్రం ప్రతినిధి వరంగల్ జులై 6**
వరంగల్లోని 12వ డివిజన్ దేశాపేట లో కురుమ కులస్థుల ఆరాధ్య దైవం బీరన్న స్వామి దేవస్థానంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ ముఖ్యులు కానుక సాంబయ్య, నగరబోయిన రామ్ కి, పొగాకు సదానందం, రాజు పటేల్, అంకిత్ రవి, సాగర్ గౌడ్, జన్ను వీరేష్, కారబోయిన రాజు, మరియు రంజిత్ ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి రోజు భక్తులతో కిటకిటలాడిన వాడపల్లి వెంకటేశుని ఆలయం..

**- మాడ వీధుల్లో గరుడ వాహన సేవలో ఊరేగిన స్వామి వారు..**
**- స్వామి వారి ఆదాయం 14,17,965**





**కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి**
తొలి ఏకాదశి సందర్భంగా ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం అష్టోత్తర పూజలు,స్వామి వారి నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈఓ నల్లం సూర్యచక్రధరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేల సంఖ్యలో భక్తులు స్వామివారి స్వామి వారి అన్నప్రసాదాలను స్వీకరించారు.సాయంత్రం మాడ వీధుల్లో స్వామివారు గరుడ వాహన సేవలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు.తొలి ఏకాదశి రోజు స్వామివారి వివిధ రూపాల్లో ఆదాయం
ఈరోజు ది.06/07/2025 ఆదివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 4613,విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 1410,వేద ఆశీర్వచనం (1,116/-) టిక్కెట్లు 64 ,తులాభారం టిక్కెట్లు 47,కళ్యాణ కట్ట టిక్కెట్లు 405,లడ్డు ప్రసాదం విక్రయిం 16923,పులిహోర ప్రసాదం విక్రయిం 7702,నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,30772/- లు,శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,43,871/- లు,లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 1,675/-,శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 2,30,650/- లు,శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 2,82,000/- లు,శ్రీ స్వామి వారి వేద ఆశీర్వచనం ద్వారా వచ్చిన రుసుము 71,424 /-,గోసాల ద్వారా వచ్చిన రుసుము 2,328,శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 2,350/-,శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 16,200/-,శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 2,53,845 /-,శ్రీ స్వామి వారి పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 77,020/-, ఆన్లైన్ ద్వారా ఆదాయం 54,609/-మొత్తం రుసుము రూ: 14,17,965/- .డిప్యూటీ కమిషనర్,ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధర్ రావు తెలిపారు.

# ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి..





**ఆలమూరు(ఏపీ) కరపత్రం ప్రతినిధి**
మండలంలోని జొన్నాడ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ నాయకులు, మండల బీసీ నాయకులు కలిసి ఆయనను ఆహ్వానించి ఘనంగా సత్కరించి అభినందించారు. ముందుగా డా. శ్యాం ప్రసాద్ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాకా సత్యనారాయణ మాట్లాడుతూ సమైఖ్య భారత వని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. కూటమి పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం గాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి(బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), రాష్ట్ర గౌడ సంఘం కన్వీనర్ మట్టా వీరబాబు, బీజేపీ జిల్లా టెలికాం నెంబర్ మేడపాటి కృష్ణారెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కట్టా ప్రసాద్, వాకా గోవిందు రాజు, వీరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

# - సిఐటియు ప్రచారం ఉద్ధృతం





**ఖమ్మం రూరల్, జూలై 6 కరపత్రం ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక కార్మిక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఖమ్మం రూరల్ మండలంలో విస్తృతంగా ప్రచారం చేపట్టింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు నేతృత్వంలో నిర్వహించారు.గోళ్ళపాడు, పోలేపల్లి, తీర్థాల, పెద్ద తండా, పొన్నెకల్లు, వెంకటగిరి క్రాస్ రోడ్ ప్రాంతాల్లో బిల్డింగ్ వర్కర్లు పని చేసే ప్రాంతాలలో ప్రచారం సాగింది. కార్మికుల దగ్గరకు వెళ్లి జూలై 9 సమ్మె అవసరాన్ని వివరించారు. ఈ సమ్మె తమ హక్కుల కోసం, భవిష్యత్ కోసం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా మేడికొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ – "నిత్యం కడుపు కాల్చే వేడి లో భూమిపై పని చేసే కూలీల శ్రమకు గౌరవం లభించాలి. వారి గౌరవాన్ని కాపాడుకునేందుకు, జీవన విధానాన్ని నిలబెట్టేందుకు సమ్మె అనివార్యం" అని తెలిపారు.బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గూడా రామబ్రహ్మం గౌడ్ మాట్లాడుతూ – "ప్రతి కార్మికుడి మనుగడ కోసం, ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నించే మానవ హక్కుల పోరాటం ఇది. అందరూ సంఘటితంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల నాయకులు అశోక్, నాగేశ్వరరావు, నాగయ్య, రాంబాయమ్మ, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా వెళ్లి ప్రతి కూలీకి మేలుకలలు చూపించేలా, సమ్మెపై అవగాహన కల్పించేలా నేతలు చురుకుగా పనిచేశారు.సిఐటియు నాయకులు మాట్లాడుతూ – "ఈ పోరాటం ఒక్క రోజు కోసమే కాదు... మన భవిష్యత్ తరాల జీవిత భద్రత కోసమే. కార్మికుల ఐక్యతతో జూలై 9 సమ్మెను ఘనంగా జయప్రదం చేయాలి" అని పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం



**కరపత్రం ప్రతినిధి వరంగల్ రాష్ట్ర జూలై 6**
నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్)ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు. అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు.పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజవర్గంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు.అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు.పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కోరారు. దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి,బంక సంపత్ యాదవ్ నాయకులు సుగుణాకర్ రెడ్డి,బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి,మోహన్ నాయక్,వీరు, సాయి కాలనీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.